క్లుప్తంగా

సంత ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ఆదివారం సంత (అంగడి)ను సర్పంచ్ మమత, వీడీసీ చైర్మన్ సాయన్న ప్రారంభించారు. బర్ధిపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ, ఎంపీటీసీ పులి నర్సింగరావు, వీడీసీ చైర్మన్ సాయన్న, సభ్యులు గోరంట్ల రాజేష్, గొల్లపల్లి సత్యనారాయణ. సర్వరాజు, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు పుప్పాల గీత తదితరులు పాల్గొన్నారు. భాస్కర్. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతికమిటీ సమావేశం

సిరికొండ: మండలకేంద్రంలో ఆదివారం సీఐ సైదా ఆధ్వర్యంలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఎస్సై రమేష్, సిరికొండ, కొండూర్ సర్పంచ్‌లు రాజారెడ్డి, నర్సారెడ్డి, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకంకులు పుస్తకావిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలో ఆదివారం హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో యువ కవయిత్రి ప్రణవి రచించిన పాలకంకులు పుస్తక ఆవిష్కరణ, పరిచయ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కాంచనపల్లి, సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, త్రివేణి, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాసార్య, నరసింహస్వామి, దారం గంగాధర్, మద్దుకూరి సాయిబాబు, రేణుక, అన్యం పద్మజారెడ్డి, లింబాద్రి, కొమిరిశెట్టి నాగరాజు, అందె జీవన్‌రావు, అనిత, శ్రీశైలం, బట్టు శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మూత్రశాలలు ఏర్పాటు చేయండి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జోన్-2 వాటర్ ట్యాంకు, గోల్‌హనుమాన్ ప్రాంతంలో వెంటనే మూత్రశాలలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మకరందుకు ఆదివారం పర్యావరణ వేత్త డాక్టర్ సుధీర్‌సింగ్ విన్నవించారు. ఈవిషయమై గతేడాది కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

అవయవదానంపై అవగాహన

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఉమెన్స్ కాలేజీలో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో అవయవ దానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోటరీ జేమ్ అధ్యక్షుడు భూలోకం విజయ్‌కాంత్‌రావు, క్లబ్ కార్యదర్శి బంగారు వీరబ్రహ్మం, ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, హాస్టల్ వార్డెన్ సుచిత్ర, సభ్యులు సూర్య ప్రకాష్, శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ పొరను రక్షించుకుందాం

నిజామాబాద్ సిటీ: ఓజోన్ పొరను కాపాడుకుని, సమస్త జీవరాశులకు ప్రాణహస్తం అందించాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి, ఓజోన్ పొరను కాపాడుకుందామని పేర్కొన్నారు.సంఘం సభ్యులు బాబురావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జీపీలకు అవార్డుల ప్రదానం



జక్రాన్‌పల్లి/ఇందల్వాయి: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో రోడ్లు భవనాల శాఖ, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంవత్సరానికి ఎంపికైన గ్రామాలకు అవార్డులను ప్రదానం చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని మునిపల్లి గ్రామం, ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామం గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్ కింద ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికయ్యాయి. ఈసందర్భంగా మంత్రి చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జీపీ పాలకవర్గ సభ్యులు అవార్డులను అందుకున్నారు.



ఘనంగా సమైక్యత దినోత్సవం

- ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండా ఆవిష్కరణ
- బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహణ



నగరంలోని జెడ్పీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి, వందనం చేస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుంచి విముక్తి పొంది, భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం అయింది. దీంతో ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవంగా వేడుకలు నిర్వహించారు. అలాగే బీజేపీ ఆధ్వరంలో తెలంగాణ విమోచన దినోత్సవంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు తెలంగాణ విద్రోహ దినం అంటూ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులకు నివాళులు అర్పించారు.



తెయూ క్యాంపస్‌లో..



ఘన్‌పూర్ గ్రామంలో..



జక్రాన్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో..



సిరికొండ మండలం పెద్దవాల్గోట్‌లో..



ధర్పల్లిలో..



రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో..



ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయంలో..



నగరంలోని కోర్టు ప్రాంగణంలో..



డీఐజీ క్యాంప్ కార్యాలయంలో..



ఆర్యసమాజం ఇందూర్ ఆధ్వర్యంలో..



ఐడీసీఎంఎస్ కార్యాలయంలో..



మోపాల్ ఎంపీడీవో కార్యాలయంలో..



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మేయర్, మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు



సీపీ క్యాంప్ కార్యాలయంలో..

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు





నగరంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు.. డిచ్‌పల్లిలో పండ్ల పంపిణీ

డిచ్‌పల్లి/సిరికొండ/సుభాష్‌నగర్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, పండ్లు పంపిణి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని హరిచరణ్ పాఠశాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధాని జన్మదినం సందర్భంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు వినయ్ ధన్‌పాల్, రాఘవేంద్ర, సంధ్య ఆలపాటి, సందీప్‌రావు, అలోక్, శ్రీనివాస్, నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



ఖలీల్‌వాడి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): అంగన్‌వాడీ అ సమస్యలను పరిష్కారించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆదివారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. మోపాల్‌లో అంగన్‌వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.26వేలు, ఆయాలకు రూ.13వేలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రామస్వామి నాయకర్‌కు ఘన నివాళి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం పెరియర్ రామస్వామి నాయకర్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీరడి లక్ష్మణ్, ఎస్‌కే జాఫర్, ఎలాయిత్, హైమాద్, అరుణ్, రాహుల్, ప్రమోద్, శృతి పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి





మైలారంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు.. నగరంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

తెయూ(డిచ్‌పల్లి)/సిరికొండ/ధర్పల్లి/సుభాష్ నగర్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూజలు చేశారు. పలు గ్రామాల్లో అన్నదానాలు నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మయోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని వినాయక మున్నూరుకాపు కల్యాణ మండపంలో బీజేపీ నాయకులు ప్రదర్శించారు.

'డబుల్' పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



ధర్పల్లి: డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన పర్యటించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులతోపాటు, 100 పడకల ఆస్పత్రి భవనాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. ధర్పల్లిలో ఆస్పత్రి పనులను ప్రారంభించేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఈ నెలలో వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ సారిక పాల్గొన్నారు.

నిధుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ మండలంలోని పాల్దా గ్రామస్తులకు అభివృద్ధి పనుల కోసం నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. సర్పంచ్ నవీన్, ఎంపీటీసీ నరేశ్, బీఆర్‌ఎస్ నాయకలు పాల్గొన్నారు. అలాగే రూరల్ మండలంలోని మారుతీనగర్‌లో జిల్లా ట్రస్మా ప్రెసిడెంట్ జయసింహగౌడ్ తండ్రి నర్సగౌడ్ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి





నగరంలో చెత్తను ట్రాక్టర్‌లో వేస్తున్న మేయర్.. న్యాల్‌కల్‌లో వీధులను శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలని మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖిల్లా రామాలయం వద్ద స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ చెత్త ఎత్తి ట్రాక్టర్‌లో వేశారు. అంతకుముందు నగరంలో ర్యాలీ నిర్వహించారు. కమిషనర్‌మకరందు, ఇంచార్జీ ఎంహెచ్‌ఓ సాజీద్‌అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు ఉన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రధాన రోడ్లు, వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచి గంగాప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలో మట్టి గణపతుల పంపిణీ





నగరంలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ధన్‌పాల్.. 'మంచాల' చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..



రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో



హిందుత్వ సంఘం ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్/నిజామాబాద్ సిటీ: నగరంలో ఆదివారం పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రజలు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మంచాల శంకరయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ మంచాల జ్ఞానేందర్, రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు వేర్వేరుగా మట్టి గణపతులను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే నగర విద్యుత్‌శాఖ, ఇందూర్ మదర్ హుడ్ ఆస్పత్రి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోనూ పలు చోట్ల మట్టి గణపతులను పంపిణీ చేశారు.



శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో..



విద్యుత్ శాఖ సిబ్బందికి...



ఇందూర్ మదర్ హుడ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ..



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో..

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



డిచ్‌పల్లి నుంచి తరలివెళుతున్న కాంగ్రెస్ నేతలు



టోల్‌ప్లాజా వద్ద నిలిచిన కార్లు

డిచ్‌పల్లి/సిరికొండ/ఇందల్వాయి/మోపాల్/ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలాల వారీగా నాయకులు ప్రత్యేక వాహనాల్లో సభకు వెళ్లారు. నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ నుంచి వచ్చిన వాహనాలతో ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారి నిండిపోయింది.



జక్రాన్‌పల్లి నుంచి..

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,240	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	18	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	25	50	బీట్‌రూట్	35	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	35	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి-1.35,7.25
మార్క్ ఆంటోని(తెలుగు)-4.30
చాంగులే బంగారురాజా (తెలుగు)-10.20

స్క్రీన్-2 సోదర సోదరిమనులారా-11.00
బిచ్చగాడు-1.20,10.25
జవాన్(తెలుగు)-4.20
మార్క్ ఆంటోని(తెలుగు)- 7.30

స్క్రీన్-3 మార్క్ ఆంటోని(తెలుగు)-10.30
జవాన్(హిందీ)- 1.25,7.20,10.30
చాంగులే బంగారు రాజా -4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2 చాంగులే బంగారురాజా-12.00
బిచ్చగాడు(తెలుగు)-2.50
జవాన్(తెలుగు)- 5.40
జవాన్(హిందీ)-9.15

స్క్రీన్-3 రామన్న యూత్(తెలుగు)-12.50
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)-3.35,10.10
ఖుషి(తెలుగు)- 6.45

స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-10.25, 7.00
ది నన్-2(ఇంగ్లీష్)- 1.35
చాంగులే బంగారురాజా-4.10,10.10

దేవి మార్క్ ఆంటోని

నటరాజ్ జవాన్(హిందీ)

లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి

విజయ్ జవాన్(తెలుగు)